విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

సోమవారం 08 సెప్టెంబరు 2025 8 పేజీలు

ఇండోర్ స్టేడియం కనుమరుగు..!

ఐదు దశాబ్దాల చరిత్ర కలిగిన ఏలూరు ఇండోర్ స్టేడియం కనుమరుగు కానుందా? వివిధ క్రీడాంశాలలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి క్రీడాకారులకు శిక్షణ వేదికగా ఇండోర్ స్టేడియం వెలుగులు విరజిమ్మింది. అలాంటి స్థాయిలో పేరు ప్రఖ్యాతులు పొందిన ఇండోర్ స్టేడియం ఇక ఇప్పుడు చారిత్రక, మధుర జ్ఞాపకంగా మిగిలిపోనుందా?..అంటే అవుననే సమాధానం వస్తోందని పలువురు క్రీడాకారులు చెబుతున్నారు. ఇండోర్ స్టేడియంలో పరిస్థితులు గమనిస్తే ఎవరికైనా ఇదే భావన కలుగక మానదు అని క్రీడాభిమానులు అంటున్నారు.

గత వైభవం ఎప్పటికో..? ...

విశాలాంధ్ర -ఏలూరు: ఏలూరు కలెక్టరేట్ ఎదురుగా 1978లో ఇండోర్ స్టేడియంను నిర్మించారు. నిర్మాణం చేపట్టి చాలా కాలం కావడంతో ఇండోర్ స్టేడియం దాదాపుగా జీర్ణావస్థకు చేరుకుంది. ఇండోర్ స్టేడియం మరమ్మత్తుల కోసం రెండు సంవత్సరాల క్రితం రూ. 22 లక్షల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వ నుంచి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లెటర్ వచ్చింది.ఆ నిధులతో మరమ్మతులు చేపట్టినా పెద్దగా ప్రయోజనం ఉండదని అధికారులు భావించారు. ప్రజాధనం వృధా చేయకూడదనే ఉద్దేశంతో పనులను ప్రారంభించలేదు. ఏడాదిన్నర క్రితం ఇండోర్ స్టేడియం పైకప్పు కూలిపోయింది. దీంతో అధికారులు మూసివేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు అక్కడ ఉన్న 30 అడుగుల ఎత్తు ఉన్న గోడలు ప్రమాదకరంగా మారడంతో విషయాన్ని జిల్లా యంత్రాంగం దృష్టికి జిల్లా క్రీడ ప్రాధికార సంస్థ అధికారులు తీసుకెళ్లారు. గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండోర్ స్టేడియం శిధిలాలను జెసిబితో కూల్చివేసి, వచ్చిన సామాగ్రిని అక్కడి నుంచి ట్రాక్టర్ల ద్వారా తొలగిస్తున్నారు. ఎంతో చారిత్రక వైభవం సంతరించుకున్న ఏలూరు ఇండోర్ స్టేడియంలో ▶మిగతా 2లో..

హక్కుల సాధనకు సంఘటితంగా పోరాడాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : కార్మికులంతా తమ హక్కుల కోసం సంఘటితంగా ఉండి పోరాడి సాధించుకోవాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో ఆదివారం ఏఐటీయూసీ సమావేశం మండల సిపిఐ కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, గిరిజన సమైక్య రాష్ట్ర కార్యదర్శి కారం దారయ్య, హాజరయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ, సీపీఐ పార్టీ 44 చట్టాలు సాధించుకుంటే, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మాత్రం నాలుగు కోడ్‌లు చేయడం జరిగిందని కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 24 గంటలు పని ఒత్తిడి తగ్గించాలని ఆనాడు కార్మికులంతా ఒక్కటై పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాలు ఇప్పుడు ▶మిగతా 2లో..

జిల్లా పేరు మార్పులో తొందరపాటు నిర్ణయాలు తగదు

విశాలాంధ్ర - కాకినాడ : గత కొన్ని రోజులుగా కాకినాడ జిల్లాకు మల్లాడి సత్య లింగ నాయకర్ పేరును పెట్టాలని వివిధ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. దీనిని సీపీఐ పార్టీ స్వాగతిస్తుందని, అదే సమయంలో ఒక జిల్లాకు ఒక పేరు పెట్టాలంటే దానిపై రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసి ప్రజల్లో సమగ్ర చర్చ జరిపి విస్తృత ప్రజాప్రాయ సేకరణ జరగాలని సీపీఐ కోరుకుంటుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు ఒక ప్రకటన పేర్కొన్నారు. ఒక జిల్లాకు పేరు విషయంలో హడావిడిగా తొందరపాటు నిర్ణయాలు చేయకూడదని ఆయన ప్రభుత్వానికి సూచించారు. కాకినాడ చరిత్రలో సత్యలింగ నాయకర్ సేవలు, విద్యాదానం మరువలేనివని, ఆయన చేసిన దానం తరతరాలకు గుర్తుంటుందని మధు కొనియాడారు. అదే క్రమంలో పిఠాపురం మహారాజు పెద్ద ఎత్తున దానం చేశారని ఈ జిల్లాలో ప్రజా అవసరాల కోసం స్థలాలు ఇచ్చారని మధు పేర్కొన్నారు. కాకినాడ చరిత్రలో దేశం కోసం ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసిన స్వాతంత్ర సమరయోధులు ఉన్నారని మద్దూరి అన్నపూర్ణయ్య, బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్‌ముఖ్, బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం నాయుడు, సీవీకే రావు, పీఎస్ శర్మ, లాంటి త్యాగ మూర్తులు కాకినాడ కేంద్రంగా చేసుకొని స్వాతంత్ర పోరాటంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. మద్దూరి అన్నపూర్ణయ్య చాలా కాలం పాటు జైల్లో గడిపిన చరిత్రను మరవకూడదన్నారు. కాకినాడ జిల్లా పేరు విషయంలో రాష్ట్ర పార్టీ ఒక నిర్ణయం తీసుకుంటుంది అని మధు తెలిపారు.

అవసరాలకు అనుగుణంగా ఎరువుల పంపిణీ : కలెక్టర్ 3లో

శిథిలావస్థలో పశువైద్యశాల 8లో

మద్యం విక్రయాల జోరు

- ఎమ్మార్పీ కంటే బాటిల్‌పై రూ.10 వసూలు
- గ్రామాల్లో కొనసాగుతున్న బెల్ట్ షాపులు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర-గణపవరం: మద్యం షాపుల్లో ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు మద్యం విక్రయాలు చేస్తున్న పట్టించుకునే వారే కరువయ్యారు. కొంతమంది వ్యక్తులు విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు. నిడమర్రు మండలంలో ఉన్న షాపుల్లో ప్రతి సీసాపై ఎమ్మార్పీ ధరకంటే పది రూపాయలు అదనంగా షాపుల్లో అమ్ముతున్నారు. అలాగే గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. పోలీస్ ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. బెల్ట్ షాపులో ఒక్కో క్వార్టర్ బాటిల్ పై రూ.30 నుంచి రూ.45 వరకు అదనంగా వసూలు చేస్తూ బాటిల్స్‌పై ముద్ర వేసి మరి అమ్మ కాలు చేస్తున్నారు. నిడమర్రు మండలంలో ఎమ్మార్పీ ధరలకంటే అదనంగా అమ్ముతున్నారని గతంలో భీమడోలు ఎక్సైజ్ అధికారులకు తెలపగా ఫిర్యాదు చేసిన వ్యక్తికి షాపు వ్యక్తికి సెటిల్మెంట్ చేశారు. ఎక్సైజ్ అధికారులు షాపులు వద్దకు వచ్చి బహిరంగంగా అధిక ధరలకు అమ్మకాలు చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం మానేసి ఫిర్యాదు చేసిన వ్యక్తులకు దగ్గరుండి ఎక్సైజ్ అధికారులు ఉచితంగా మందు బాటిల్ ఇచ్చి ఫిర్యాదు వెనక్కి తీసుకునేటట్లు చేశారు. మండలంలో నాలుగు బ్రాందీ షాపులు ఉండగా అన్ని షాపుల్లోనూ ఎమ్మార్పీ కంటే బాటిల్‌పై పది రూపాయలు అదనంగా అమ్ముతున్నారు. పెదనింద్రకొలను షాపుకు సంబంధించి పత్తేపురం తోకలపల్లి బైనపల్లి గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. తోకలపల్లిలో బెల్ట్ షాప్‌లో బాటిల్‌పై రూ.30 వసూలు చేస్తున్నారని కొంతమంది ధర్నా కూడా చేశారు. నిడమర్రు షాపుకు సంబంధించి గుణపర్రు మందలపర్రు అడవికులను ఎనికేపల్లి గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారు. భువనపల్లి క్రొవ్విడి గ్రామాలకు సంబంధించి శ్రీరాంపురం చానమిల్లి బావాయి పాలెం గ్రామాలలో బెల్ట్ నిర్వహిస్తున్నారు. ఆలయానికి దగ్గరలో బెల్ట్ నిర్వ హిస్తున్నారు. బ్రాందీ షాపుల్లో ఫుల్ బాటిల్లో మద్యం తీసేసి నీరు కలిపి విక్రయిస్తున్న పట్టించుకోవటం లేదని ఆవేదన చెందుతున్నారు మద్యం బాబులు. సిరంజి ద్వారా ఫుల్ బాటిలలో మద్యం తీసేసి నీరు నింపి లూజు విక్రయాలకు వాటిని ▶మిగతా 2లో..

కనుమరుగు..!(1వ పేజీ తరువాయి)

జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్, షటిల్ బ్యాడ్మింటన్, జూడో,టేబుల్ టెన్నిస్ పోటీలు ఎన్నో జరిగాయి. అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గంగులీ ప్రసాద్, ఆయన శిష్యులు పి.మురళీతోపాటు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ అమర్నాథ్ ఆధ్వర్యంలో బడేటి వెంకటరామయ్య, రమేష్, వెంకటేశ్వరరావు, మాణిక్యాలరావు లాంటి ఎంతోమంది వెయిట్ లిఫ్టర్ ఇక్కడే తర్ఫీదు పొంది అంతర్జాతీయ, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని మెడల్స్ పొందడం ద్వారా ఎంతోమందికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు లభించాయి. ఎంతోమంది క్రీడాకారులు వివిధ క్రీడాంశాలలో ఆంధ్ర యూనివర్సిటీ క్రీడాకారులుగా గుర్తింపు పొందారు. ఇంత ఘన చరిత్ర కలిగిన ఇండోర్ స్టేడియంనకు గత వైభవం రావాలని క్రీడాకారులు కోరుతున్నారు. జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని ఇండోర్ స్టేడియంను తిరిగి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంగా నిర్మించాలని కోరుతున్నారు. లేదంటే ఇక్కడ తర్ఫీదు పొందుతున్న క్రీడాకారులు వలస వెళ్లిపోయే ప్రమాదం ఉందని వారంటున్నారు. అవసరం అనుకుంటే కేంద్ర ప్రభుత్వం నుంచి సిఎస్ఆర్ ఫండ్స్ (ట్యాక్స్ మినహాయింపు నిధులు),ఎంపీ నిధులను తీసుకువచ్చి ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను సాధ్యమైనంత త్వరగా చేపట్టాలని క్రీడాభిమానులు కోరుతున్నారు. దీనిపై డిఎస్ డి ఓ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ జీర్ణావస్థకు చేరుకున్న ఇండోర్ స్టేడియం స్థానంలో కొత్త మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణాన్ని ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారని అన్నారు. కొత్త ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.14 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరుతూ (ఎస్ఏఏపి)స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్కు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నిధులు మంజూరు అయిన వెంటనే జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

సంఘటితంగా పోరాడాలి

(1వ పేజీ తరువాయి)

అమలవుతున్నాయన్నారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మరలా కార్మికులకు 12 గంటలు పని దినాలు చేయడానికి సిద్ధం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యతగా ఉండి తమ హక్కులు సాధించుకోవాలని, అందరూ కలిసి ఏఐటీయూసీ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయాలని , కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేసి వారి హక్కులు సాధించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. కారం దారయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని, కార్మికులంతా ఒక తాటిపై రావడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కృష్ణ చైతన్య, ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాలను కప్పి పార్టీలోకి కార్మికులను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ మండల సహాయక కార్యదర్శి లక్కు లక్ష్మణరావు, దుగ్గిరాల నారాయణరావు, వెలగల నాని, పులపాకుల దుర్గారావు, బొబ్బర చిట్టిబాబు, మట్టా రామకృష్ణ, రాంబాబు, బొబ్బర నవీన్, వెలగల రామారావు, ఉసల మోజేష్, ముప్పిడి ఏసు, పులపాకుల రాంబాబు, రిషి, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుడు మృతి

విశాలాంధ్ర -ముసునూరు : మండలంలోని రమణక్కపేట గ్రామంలో మద్యం సేవించి ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో తన ఇంటి ఆవరణలోనే తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. ముసునూరు ఎస్సై ఎం చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం రమణక్కపేట గ్రామానికి చెందిన తోట మురళీకృష్ణ (31)కు మద్యం మత్తులో ఉండగా ఇంటి ఆవరణలోని గోడకొను తలకు బలంగా తగలడంతో కుటుంబ సభ్యులు వెంటనే నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయిందని, చికిత్స పొందుతూ అతడు మరణించినట్లు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినఅనంతరం కుటుంబ సభ్యులు అప్పగించి,ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తిగా దర్యాప్తు చేయనున్నట్లు ఆయన వివరించారు

అందుబాటులో యూరియా : కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: వ్యవసాయ అధికారులు సూచనలు మేరకు యూరియాను వినియోగించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా యూరియాను అందిస్తున్నామని, ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తెలపాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి రైతాంగానికి సూచించారు. కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో విశాల సహకార సొసైటీ బ్యాంక్ నందు ఆదివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో యూరియా వినియోగంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయశాఖ అధికారులు సూచనల మేరకు ఎరువులను ఉపయోగించాలని అన్నారు. అధికంగా వాడుట వలన ఏటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. ఎరువులు ఎక్కువగా ఉపయోగించడం వలన ఆరోగ్యపరమైన దుష్ప్రభావాలు తప్ప ఫలితాలు ఉండవని రైతులు గమనించాలని అన్నారు. ఎరువులు వినియోగాన్ని క్రమంగా తగ్గించి తద్వారా దిగుబడులు పెంచుకునే విధానాల మీద సరైన అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేదని, అన్ని సొసైటీలో అందుబాటులో ఉంచడం జరిగిందని అన్నారు. రైతులకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తనకు తెలపవచ్చునని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా సొసైటీ గోడాములలో ఎరువుల స్టాకును పరిశీలించి కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులును వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.మురళీకృష్ణ, బ్యాంక్ చైర్మన్ నంద్యాల రామరాజు, ఏ డి ఏ కె. జీవన్ ప్రతాప్, తాహసిల్దార్ సుందర్ సింగ్, ఎం ఏ ఓ పి.రమేష్ నాయుడు, డిఎల్ఓ సత్యనారాయణ, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నంద్యాల రామరాజు, కార్యదర్శి జంపన సాయి గీత, స్థానిక దంతులూరి శ్రీనివాస రాజు, బ్యాంకు డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో రాష్ట్రం : ఎమ్మెల్యే బడేటి

విశాలాంధ్ర -ఏలూరు : అనుభవంతో కూడిన పరిపాలనా దక్షతతో కూటమి ప్రభుత్వాధినేతలు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపిస్తున్నారని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి చెప్పారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కార యజ్ఞం నిరాటంకంగా కొనసాగుతోంది. ఇదేక్రమంలో ఆదివారం సైతం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. తనను కలిసేందుకు వచ్చిన వారిని ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే చంటి వారి సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకుని నేనున్నానంటూ వారికి భరోసా కల్పించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాధినేతల సమర్థవంతమైన పాలనలో రాష్ట్రం అభివృద్ధిపథంలో పరుగులు పెడుతోందన్నారు. దీంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంపై కూడా ప్రత్యేక దృష్టిసారించామని, భవిష్యత్తులో సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారాలు చూపుతామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని వ్యక్తి హల్‌చల్

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : మా గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని గవరవరం గ్రామానికి చెందిన మిరియాల బాబురావు అనే వ్యక్తి ఆదివారం సెల్ ఫోన్ టవర్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని హల్చల్ చేయడం జరిగింది. బాబురావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి గవరవరం గ్రామపంచాయతీ కోర్టు వివాదంలో ఉండడం వలన తమ గ్రామ పంచాయతీ ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోలేక పోయామని, గ్రామపంచా యతీకి సర్పంచ్ లేక నిధులు రాక గ్రామం అంతా అస్తవ్యస్తంగా తయార య్యిందని ఆందోళన చెందాడు, స్పందించిన గ్రామ పెద్దలు బాబురావుతో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి కృషి చేస్తామని గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో సెల్ టవర్ ఎక్కిన బాబురావు కిందకి దిగడం జరిగింది.

మద్యం విక్రయాల జోరు

(1వ పేజీ తరువాయి)

ఉపయోగిస్తున్నారు. అలాగే బ్రాందీ షాపుల్లో వాటర్ ప్యాకెట్ రూ. 3, గ్లాస్ మూడు రూపాయలు చొప్పున అమ్ముతూ మద్యం కొనుగోలు చేసే వారిని దారుణంగా మోసం చేస్తున్నారు. నియోజవర్గ వ్యాప్తంగా భీమడోలు మండలంలో ఆరు షాపులు, ఉంగుటూరు మండలంలో ఆరు షాపులు, నిడమరు మండలంలో నాలుగు షాపులు, గణపవరం మండలంలో ఆరు షాపులు ఉన్నాయి. ఇవన్నీ సిండికేట్‌గా ఏర్పడి మద్యం ప్రియులను అందిన కాడికి దోచుకుంటున్నారు. పట్టించుకోవలసిన ఎక్సైజ్ పోలీస్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి బెల్ట్ షాపులు నివారించి అధిక ధరలకు మద్యం అమ్ముతున్న షాపులు యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

యూరియా కొరతలేదు : జేసీ

విశాలాంధ్ర -భీమవరం: జిల్లాలో యూరియాకు కొరతలేదని రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, ముఖ్యంగా యూరియా కొరత లేదన్నారు. రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దు అన్నారు. ఎరువులు, పురుగు మందులు అమ్మేడీలర్లు ఎమ్మార్పీకి మించి అమ్మకూడదని డీలర్లను ఆదేశించారు. ఎమ్మార్పీకు మించి విక్రయించిన, ఎరువుల కొరతను కృత్రిమంగా సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ రైతులతో ప్రత్యేకంగా సమావేశమై ప్రస్తుత ఖరీఫ్ సీజన్ గురించి రైతుల సందేహాలను స్వయంగా అడిగి తెలుసుకు న్నారు. ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే నేరుగా వ్యవసాయ అధికారులను సంప్రదిం చాలన్నారు. కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసిరాజు, తహసిల్దార్ వై.రవి కుమార్, మండల వ్యవసాయ అధికారులు వై.రాఘవేంద్రరావు, బి.దేవి స్వరూప, మారుటేరు సహాయ వ్యవసాయ సంచాల కులు ఎంవి రమేష్ , గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉచిత వైద్యంపై హర్షం

విశాలాంధ్ర ,జీలుగుమిల్లి : కూటమి ప్రభుత్వం ప్రజలకు 25 లక్షల రూపాయలు ఉచిత వైద్యం పై క్యాబినెట్ ఆమోదం పొందడం హర్షించదగ్గ విషయమని పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో జీఎస్ఎమ్ గార్డెన్స్‌లో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఏటా రూ.25 లక్షల ఉచిత వైద్యం అందించే యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం పొందిందన్నారు .24 93 నెట్వర్క్ ఆసుపత్రుల్లో ఈ ఉచిత సేవలు అందించడం జరుగుతుందని అన్నారు .32 57 రకాల చికిత్స అందుబాటులో ఉంటాయని అన్నారు. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయనున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజులకు అభినందనలు తెలిపారు

CHANGE OF NAME

I, UDDARAJU JAYA VARA PRASAD (New Name), S/o. Sai Raju, Previously Called JAYAVARAPRASADBABU U (Old Name), Resident of D.No:2-516/1, Malavanitippa Village, Kalavapudi Post, Kalla Mandal, W.G.Dt, Pin-534236, Andhra Pradesh. I have changed my name from JAYAVARAPRASADBABU U (Old Name) to UDDARAJU JAYA VARA PRASAD (New Name) for all practical purposes.

అందుబాటులో యూరియా

విశాలాంధ్ర -లింగపాలెం: లింగపాలెం మండలానికి 75 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్ కుమార్ తెలిపారు. మండలంలోని మఠంగూడెం, కే.గోకవరం సహకార సంఘాలకు దాదాపు 24 మెట్రిక్ టన్నులు, బాదరాలలోని డీసీఎంఎస్ పాయింట్‌కు 16.5 మెట్రిక్ టన్నులు, మండలంలోని ఫెర్టిలైజర్స్ దుకాణాలకు 35 మెట్రిక్ టన్నులు యూరియా సిద్ధంగా ఉందని తెలిపారు. యూరియా కొరత లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన తెలిపారు. రైతుల వినియోగాన్ని బట్టి ఉన్నతాధికారులు యూరియాను సరఫరా చేస్తున్నారని దీనికోసం రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని తెలిపారు. యూరియాపై వస్తున్న అపోహలను నమ్మవద్దని వ్యవసాయ అధికారి పేర్కొన్నారు.

నేడు పీజీఆర్ఎస్ : కలెక్టర్

విశాలాంధ్ర- ఏలూరు: ప్రజా ఫిర్యాదుల పరిష్కా రాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సోమవారం మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో నేటి ఉదయం గం.10నుంచి యధా విధిగా పిజిఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడు తున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల, డివిజనల్, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు. ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకో వాలంటే, 1100 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చ న్నారు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

విశాలాంధ్ర-లింగపాలెం: ధర్మాజీగూడెం సీఎస్ఐ చర్చిలో గురుపూజోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. చర్చి పాస్టర్ రవికాంత్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సరోజినీ, బోస్ జయశ్రీ, చంటిబాబు రాధాదంపతులను, అంగన్వాడీ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న విక్టోరి యాను, ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న వెన్నెలను సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. సమా జంలో విద్యకు ప్రాధాన్యత, గురువులను గౌరవిం చటం, గురువుగా ఉన్న వారంతా సమాజానికి మార్గద ర్శకంగా ఉండాలనే అంశాలపై పాస్టర్ రవికాంత్ బోధనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మెంబర్ దేవవరం, ధర్మాజీగూడెం చర్చి సెక్రటరీ ప్రసాద్, కోశాధికారి ప్రదీప్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.

అవసరాలకు అనుగుణంగా ఎరువుల పంపిణీ : కలెక్టర్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువు లను అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. జిల్లాలో రైతులకు ఎరువుల పంపిణీపై ఆదివారం వ్యవసాయ శాఖ, సహకార, మార్ ఫెడ్ అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రైతులకు ఎరువుల పంపిణీలో జిల్లాలో ఎక్కడా ఎటువంటి సమస్యలు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వ యంతో పనిచేయాలన్నారు. ఎరువుల పంపిణీలో ఎటు వంటి సమస్యలు రాకుండా వ్యవసాయాధికారులు పటి ష్టమైన ప్రణాళికతో పనిచేయాలన్నారు. గ్రామ స్థాయిలో వ్యవసాయాధికారులు క్షేత్ర స్థాయిలో రైతులతో మాట్లాడి, మమేకమవ్వాలన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లాలో ఎరువులకు ఎటువంటి కొరత లేదని, ఈ నెల 10, 13న మరో 1000 టన్నుల యూరియా జిల్లాకు రానుం దన్నారు. ఒకే రైతుకు ఎక్కువ మొత్తంలో ఎరువులను పంపిణీ చేయవద్దన్నారు. జిల్లాకు చేరుకున్న ఎరువులు సొసైటీలకు వెంటనే చేర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాషాను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా నుండి ఎరువులు ఇతర ప్రాంతాలకు తరలిపోకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయా లన్నారు. ఎరువుల కోసం సొసైటీలకు వచ్చే రైతులు ఎండా తీవ్రతకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా షామియానాలు వేయించాలని, కుర్చీలు, తాగునీరు వంటివి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యవసాయాధి కారి హబీబ్‌భాషా, జిల్లా సహకార శాఖాధికారి ఆరిమిల్లి శ్రీనివాసరావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ సిహెచ్.ప్రసాద్ గుప్త, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

పరీక్షలకు పటిష్ట చర్యలు : రాజాబాబు

విశాలాంధ్ర - ఏలూరు: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలలో మాస్ కాపీ యింగ్ జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు అధికారులను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి సంబంధించి ఏలూరులోని పలు పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన స్క్రీనింగ్ పరీక్షలను ఆదివారం రాజాబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా రాజాబాబు మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలను ఎటువంటి సమస్యలు లేకుండా నిర్వహించాలన్నారు. ఉదయం సెషన్ లో జరిగే పరీక్షలకు 6128 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 6128 అభ్యర్థులు మాత్రమే హాజరయ్యారని, 1017 మంది పరీక్షకు హాజరు కాలేదన్నారు. ఏలూరు నరసింహరావుపేటలోని శ్రీ చైతన్య కళాశాలలు, సి.ఆర్. రెడ్డి పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలలు, సత్రంపాడులోని జిల్లాపరిషత్ హై స్కూల్ లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రాలను, ఆయా కేంద్రాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను రాజాబాబు పరిశీలించారు. కార్యదర్శి వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా జాషువా జయంతోత్సవాలు

విశాలాంధ్ర -భీమవరం: సమాజంలో రుగ్మతల నిర్మూలనకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఉషోదయ ఫౌండేషన్ (తిరుపతి) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజులపాటు జరుగనున్న గుర్రం జాషువా జయంతోత్సవాలను ఆదివారం శ్రీవిజ్ఞానవేదిక పర్యవేక్షణలో భీమవరం శాఖా గ్రంథాలయంలో ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాహితీ నందనవనం భీమవరమని, ఎందరో కవులు, కళాకారులు క్రీడాకారులు విశిష్ట సేవలందించి భీమవరం ఖ్యాతిని దేశంలో యినుమడింప చేసారని, గుర్రం జాషువా రచనలు మానవతా విలువల్ పెంచేలా ఉంటాయన్నారు. తన సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారని, కలాన్ని ఆయుధంగా మలచుకొని కుల వివక్షపై కవితాస్త్రాలను సంధించిన మహావ్యక్తి గుర్రం జాషువా అని ఎమ్మెల్యే అన్నారు. 15 రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా గుర్రం జాషువా జయంతోత్సవాలను నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు రచయిత దానశి ఉషారాణి, సీతావో ఎం రత్నం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పులఖండం కోటేశ్వరరావు, రచయితలు కలిగొట్ల గోపాల శర్మ, దాయనా చంద్రజీ మాట్లాడుతూ సమసమాజ నిర్మాణ స్ఫూర్తి ప్రదాత గుర్రం జాషువా అని అన్నారు. కార్యక్రమ కన్వీనర్ చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ సంఘ సంస్కరణే లక్ష్యంగా సాహిత్యాన్ని సృష్టించిన జాషువా తెలుగు సాహితీ లోకంలో దిగ్గజ వ్యక్తిగా నిలిచారని అన్నారు. అల్లూరి సీతారామరాజు యువజన సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షుడు కంతేటి వెంకటరాజు, అరసవల్లి సుబ్రహ్మణ్యం, గ్రంథాలయ అధికారి ఎస్ వెంకటేశ్వరరావు, శిరీష, మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షబీనా బేగం, భట్టిప్రోలు శ్రీనివాసరావు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు పోరు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-టి.నరసాపురం: ఈ నెల 9వ తేదీన జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయం వద్ద జరిగే రైతు పోరును జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ రైతు విభాగం ఏలూరు జిల్లా అధ్యక్షులు వాసిరెడ్డి మధు సూధనరావు ఆదివారం ఒక ప్రకటన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న యూరియా కొరతపై వైసీపీ అధినేత జగన్మోహనరెడ్డి పిలుపు మేరకు వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రైతు పోరు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్నప్పుడు రైతు సుభిక్షంగా ఉండేవాడన్నారు. నేటి కూటమి ప్రభుత్వంలో రైతు అన్ని విధాలుగా అవస్థలు పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. విత్తు నుంచి పంట అమ్మకం వరకు రైతుకు అన్నీ కష్టాలే అని పేర్కొన్నారు. యూరియాను బ్లాక్ మార్కెటింగ్‌చేసే వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 9న జరుగు రైతు పోరుకు వేలాది మంది రైతులు వైసీపీ నాయకులు, కార్యకర్తలకు తరలి రావాలని పిలుపునిచ్చారు.

ఉచిత కంటి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర - గణపవరం: ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గణపవరం గ్రామంలోని ఎంజి కంటి ఆసుపత్రిలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. భీమవరంకు చెందిన ప్రముఖ జ్ఞానానంద కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఆసుపత్రి ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జి శ్వేత వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. కళ్ళజోళ్ళు తక్కువ ధరకే అందజేశారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి భీమవరం జ్ఞానానంద కంటి ఆసుపత్రికి పంపించారు. వారికి తక్కువ ధరకే ఆపరేషన్ చేస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గణపవరం ఎం జి కంటి ఆసుపత్రి వైద్యాధికారి ఎం శ్రీను కె రామభద్రిరాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర- ఏలూరు: ఏలూరు సమీపంలోని ప్రేమాలయం వృద్ధాశ్రమంలో సత్రంపాడులోని ఆదిత్య కాలేజీ తరుపున ఆదివారం పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వంగ వెంకటేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్., ఆఫీసర్ కె.హరిబాబు, ఎ.ఒ., సి.హెచ్. కృష్ణా, వలంటీర్ల అయిన విద్యార్థి విద్యార్థు నులు పాల్గొన్నారు. సామాజిక బాధ్యతలో భాగంగా, వృద్ధులతో మమకారంతో మెలగడం, వారి అవసరాలను గుర్తించి సహాయం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం వృద్ధులకు పండ్లు, అంద విద్యార్థులు వారి ప్రేమను, శ్రద్ధను తెలియజేశారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 'సామాజిక సేవ ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం జరుగు తుందన్నారు. వృద్ధులు పట్ల ఆదరాభిమానాలు పెంచుకోవ డంలో ఇలాంటి కార్యక్రమాలు సహాయకారిగా ఉంటాయని తెలిపారు. ఎన్ఎస్ఎస్, ఆఫీసర్ వలంటీర్లు తమ అనుభవాలను పంచు కుంటూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేదుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

9న ఏపీఎన్జీజీవోఎస్ ఎన్నికలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద 9న 10 గంటలకు ఏపీ ఎన్జీ జీవోఎస్ కొయ్యలగూడెం యూనిట్ తాలూకా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల అధికారి జంగారెడ్డి గూడెం తాలూకా ఏపీ ఎన్జీజీవోఎస్ యూనిట్ తాలూకా అధ్యక్షులు వై. నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో గెజిటెడ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగులు పాల్గొనవలసిందిగా పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం టిడ్కో విద్యుత్ ఉప కేంద్రము నుంచి పెదగరువు విద్యుత్ సబ్ స్టేషన్‌కు వెళ్ళే లైన్లలో మరమ్మతుల నిమిత్తం సోమవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు. పెదగ రువు, చినగరువు, రాజులగరువు, వెంప, శ్రీరాంపురం తుం దుర్రు, జొన్నలగరువు, దూసనపూడి, కమతాలపల్లి, బాలేపల్లి, మత్స్యపురిపాలెం, దిరుసుమర్రు, పల్లిపాలెం, తుందుర్రు గోదావరి మెగా ఆక్వా ఫుడ్ పార్కునకు అంతరాయము ఏర్పడుతుందన్నారు.

అందుబాటులో యూరియా

విశాలాంధ్ర -పోలవరం : పోలవరం మండలంలో పలు సొసైటీలకు 50.46 మెట్రిక్‌టన్నుల యూరియాను వచ్చిందని , యూరియా కావలసిన రైతులు సొసైటీలకు వచ్చి తీసుకు వెళ్లాలని అగ్రికల్చర్ ఏవో కే రాంబాబు తెలిపారు. ఆదివారం ఉదయం పోలవరం మండలంలోని కృష్ణారావు పేట, పట్టిసీమ గూటాల ప్రగడపల్లి సొసైటీలో యూరియా అందుబాటులో ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరియాకి కావలసినవారు ఆధార్ కార్డును తీసుకుని అవసరమైనంత వరకు యూరియా తీసుకెళ్లాలని రైతులను కోరారు. యూరియా ఎక్కువగా వాడడం వల్ల భూ సారాం దెబ్బతినే అవకాశం ఉందని తక్కువ మోతాదులోనే యూరియా వినియోగించుకోవాలని, దీని ద్వారా పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రెండవ దఫా మూడో దఫాకి సంబంధించి నానో ఏరియా వాడడం వల్ల ప్రయోజనం కలుగుతుందని రైతులకు తెలిపారు. యూరియా గుళికలు వాడడం వల్ల భూమి కేవలం 30 నుండి 40 శాతం మాత్రమే పంట వినియోగించుకోవడం జరుగుతుందని, నానో యూరియా వాడడం వల్ల దాదాపు 80 శాతం వరకు నత్రజని సమగ్రహించడం జరుగుతుందని దీని ద్వారా మొక్కలు బాగా పెరుగుతాయని చెప్పారు. తహసిల్దార్ సాయిరాజు మండల సొసైటీ అధ్యక్షులు కొలతల ప్రసాదు, నునకాని రాంబాబు సెక్రటరీలు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర ఆగిరిపల్లి: మండల విద్యాశాఖ అధికారులు సిలారపు హెబెల్, కొవ్వలి ఆనంద్ కుమార్‌ల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆగిరిపల్లిలో సీనియర్ ఉపాధ్యాయులకు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు సాధించిన అంకం వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి హెబెల్ మాట్లాడుతూ గురువులు నవ సమాజ నిర్మాతలని, సమాజ స్థితిని గతిని మార్చేది వారేనని స్మార్ట్ తరగతి గదులు, స్మార్ట్ బోర్డ్‌లే కాకుండా స్మార్ట్ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు విద్యనందించాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కొవ్వలి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి పుష్పలత మాట్లాడుతూ ఒక్కొక్క ఉపాధ్యాయుడు తన జీవితకాలంలో పదిమంది అత్యుత్తమ విద్యార్థులను సమాజానికి అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు ఆగిరిపల్లి మండల అధ్యక్షులు మక్కే వేణుగోపాలరావు, సీనియర్ నాయకులు సిహెచ్ వి ఆర్ ఎస్ సురేష్ కుమార్, తాడి నరసింహారావు, ఈదులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాడి ప్రసాద్, యుటిఎఫ్ నాయకులు అజరయ్య, జలసూత్రం వెంకటేశ్వరరావు, పామర్తి కృష్ణ, పిఆర్‌టియు నాయకులు నాగరాజు, వంశీ విశిష్ట పాల్గొన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులకు మండల యూనియన్ సమాఖ్య సన్మానాన్ని నిర్వహించారు.

1100 సేవలను వినియోగించుకోండి : కలెక్టర్

విశాలాంధ్ర -భీమవరం: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి పిలుపునిచ్చారు. ఆదివారం కలెక్టర్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సోమవారం 8న కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను మీకోసం.ఎపి.గవ్.ఇన్ వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

శాంతిభద్రతలు కాపాడండి : దూలం

విశాలాంధ్ర కైకలూరు: నియోజకవర్గంలో శాంతిభద్రతలు కాపాడాలని వైకాపా ఏలూరు జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ పరిధిలోని దానం గూడెంను సందర్శించి ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు పట్ల స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు ఈ మధ్య కాలంలో తరచు జరుగుతున్నాయని, ఇటు వంటి దుష్ట సంప్రదాయాలను అణచివేసి కైకలూరు నియోజకవర్గంలో శాంతియుత వాతావరణం నెలకొల్పాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు.జరిగిన ఘటనకు బాధ్యులైన వారిని సత్వరమే శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. గత సంవత్సరంనర కాలంగా అల్లరి మూకలు,అరాచక శక్తులను పెంచి పోషిస్తున్న వారి పాపం పండిందని, ఎన్నో సంవత్సరాలుగా అన్నదమ్ములుగా కలిసి జీవిస్తూ చేదోడువాదోడుగా ఉంటున్న వారి మధ్య కొందరు అల్లరి మూకలు చేసిన దాడిని కులాలకు మతాలకు రాజకీయాలకు అంటకట్టడం సరికాదని పేర్కొన్నారు. వైకాపా రాష్ట్ర ఎస్.సి. సెల్ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి మొట్రూ ఏసుబాబు,మండవల్లి మండల పార్టీ అధ్యక్షులు బేతపూడి ఏశావు రాజు, జిల్లా యాక్టివ్ సెక్రటరీ నాగదాసి థామస్, నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఉచ్చుల చిన్న రాజు,జిల్లా ఎస్.సి. సెల్ ఉపాధ్యక్షులు సాదు కొండయ్య,జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు దాసి ఏసుబాబు పాల్గొన్నారు.

విద్యా శక్తిని బహిష్కరిస్తాం: ఫ్యాప్టో

విశాలాంధ్ర -భీమవరం: పశ్చిమగోదావరి జిల్లాలో విద్యా శక్తి కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో ప్రకటించింది. ఫ్యాప్టో జిల్లా చైర్మన్ పెన్మెత్స విజయరామరాజు, సెక్రెటరీ జనరల్ జి ప్రకాశం, కో చైర్మన్ పెన్మెత్స ఆర్ వి ఎస్ సాయి వర్మ, డిప్యూటీ సెక్రటరీ రమణారావు, కార్యదర్శి ఆర్. ఎరకేశ్వరరావు విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎన్.సత్యనారాయణ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ నిర్వహిస్తున్న విద్యాశక్తి కార్యక్రమం స్వచ్ఛందంగా చేయాలని విధివిధానాలున్నాయని, ఇదే విషయాన్ని మొన్న జరిగిన క్లస్టర్ కాంప్లెక్స్ వీడియో కాన్ఫరెన్సో కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ విజయరామరాజు తెలిపారని గుర్తు చేశారు. విద్యా శక్తిపై జిల్లాలోని కొంత మంది ఉపాధ్యాయులపై విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు ఒత్తిడి పెంచుతున్నారని నాయకులు ఆరోపించారు. ఫ్యాప్టో సభ్య సంఘాలకు సభ్య సంఘం నాయకులకు జిల్లాలోని ఉపాధ్యాయులు అనేకమైన ఫిర్యాదులు ఇస్తున్నారు. ఎక్కడైనా ఆసక్తి ఉన్న ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా చేస్తే అభ్యంతరం లేదని, బలవంతంగా ఉపాధ్యాయులకు సాయంత్రం పూట స్కూల్‌లో ఉన్న అందరూ ఉపాధ్యాయులచే అదనపు తరగతులకు ప్రజాశక్తి తరగతులు కేటాయించడం ఏమాత్రం సరైన నిర్ణయం కాదని ఫ్యాప్టోపక్షాన ఏకగ్రీవంగా తెలియజేస్తున్నాం. ఇప్పటికే పదవ తరగతి విద్యార్థులకు ప్రతిరోజు సాయంత్రం పూట అదనపు తరగతులను నిర్వహిస్తున్నామని, బోధనేతర పనులు ఉపాధ్యాయులకు మరింత భారంగా ఉందని, విద్యాశక్తి కార్యక్రమం అదనంగా 6 నుండి 9వ తరగతి వరకు నిర్వహించడాన్ని బహిష్కరిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే.. ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర ఏలూరు: ఏలూరు జిల్లా పెదవేగి మండలం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం కలెక్టరేట్ గోదావరి ఫంక్షన్‌హాల్లో మండలంలోని ఉపాధ్యాయ సంఘాలు, మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగింది. ఎంఈఓ-1 బి.త్రిపుర సుందరీదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని, మండలానికి మంచి పేరు వస్తుందన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంఈఓ-2 వి. అరుణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు ఉత్తమ విద్యాలయాలుగా నిలవడానికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఎంపిక జాబితాను సభాముఖంగా చదివి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ ఉపాధ్యాయులు ఐక్యమత్యంతో సోదరభావంతో మెలగాలని, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఎండిఓ , తహశీల్దారు మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా ప్రధాన ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు వడ్లపట్ల మురళి, ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు పరసా నాగార్జునలు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాల దీటుగా పనిచేస్తున్నాయని, మన విద్యాశాఖ మంత్రి లోకేష్ సంస్కరణలు విద్య పరిపుష్టికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రభాకర్ పాఠశాలకు ఇస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని, విద్యాశాఖకి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం సంఘ నాయకులు ప్రవీణ్ కుమార్, రమేష్, ప్రభాకర్, కృష్ణ, థామస్ విద్యాసాగర్, కే శ్రీనివాస్, ధనకాంత, మిరియాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడి

విశాలాంధ్ర - కుక్కునూరు: మండలంలోని సీతానగరం సమీపంలోని కిన్నెరసాని నది ఒడ్డున గుట్టుచప్పుడు కాకుండా నాటుసారా తయారీ చేస్తున్న స్థావరాలపై పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ఆదివారం కుక్కునూరు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో పట్టుబడ్డ 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని ఒకరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడుల్లో కుక్కునూరు సీఐ ఎం.రమేష్ బాబు, ఎస్సై రాజారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నలుగురు వ్యక్తులు అరెస్టు

విశాలాంధ్ర-టి నరసాపురం: కోడి పందెలు నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ ఐ ఎం జయబాబు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బండివారి గూడెం పంచాయతీలోని సీతం పేట గ్రామ శివార్లలో కోడి పందాలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో తన సిబ్బందితో ఆదివారం దాడి చేసి నిర్వాహకులు నుంచి రూ.2500 నగదు, కోడి కత్తి స్వాధీనం చేసుకొని నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యోగాసన పోటీలు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి: ఆగిరిపల్లి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ప్రాంగణంలో గల మదుపల్లి రామ నాగలక్ష్మి నారాయణరావు- కస్తూరి కళ్యాణ మండపంలో ఏలూరు జిల్లా స్థాయి యోగాసనా ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఏలూరు జిల్లా యోగాసన అధ్యక్షులు యందురి నరసింహమూర్తి, సెక్రటరీ బొందూరు సాంబశివరావు ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో బహుమతులు సాధించిన వారికి ప్రశంసా పత్రాలను బహుమతులను అందించారు. ముఖ్యఅతిథిగా మదుపల్లి గోపాల్, జులూరి వేణు, తిరువీధుల భాస్కరరావు, తప్ప మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి మందు పిచికారి

విశాలాంధ్ర మండవల్లి: గన్నవరం బ్రాంచ్ కాలువలో తూడు గుర్రపుడెక్క శుభ్రం చేసేందుకు గడ్డి మందు పిచికారి చేసినట్లు నీటి సంగం అధ్యక్షులు కూనపరెడ్డి వెంకట బాల కోటేశ్వరరావు తెలిపారు. కాలువలో పెద్ద ఎత్తున తూడు గుర్రపు డెక్క పట్టి వేయడంతో కిందకు నీరు వెళ్లే అవకాశం లేకుండా పోయిందన్నారు. పోలరాజ్ పంటకాలను కొర్లపాడు గ్రామం వద్ద నుంచి మూడుతాళ్లపాడు వరకు కాలువలో మందు పిచికారి చేశారు.

గ్రామాభివృద్ధిలో డీఎన్ఆర్ చిత్తశుద్ధి ప్రశంశనీయం : మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - కడియం : కడియం మండలం, దుళ్ల గ్రామం అభివృద్ధిలో మాజీ సర్పంచ్ దూడల నాగేశ్వరరావు చిత్తశుద్ధి ప్రశంసనీయమని రాష్ట్ర సినీ ఫోటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం దుళ్ల విచ్చేసిన మంత్రి దుర్గేష్ డీఎన్ఆర్ మృతి పట్ల తన ప్రగాఢ సంతాపం తెలిపి, ఆయన భార్య మాజీ సర్పంచ్ దూడల రత్నం, కుమార్తె విశ్వ శ్రీ ప్రియ, సోదరుడు దూడల అర్జున్‌లను ఓదార్చారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నాగేశ్వరరావు తనకెంతో దగ్గరగా ఉండేవారని గ్రామాభివృద్ధికి తపన పడేవారని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లో కళంకం లేని నాయకుడు డీఎన్ఆర్ అన్నారు. ఒక మంచి ఆత్మీయుణ్ణి కోల్పోయామని విచారం వ్యక్తం చేశారు. డీఎన్ఆర్ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. పరామర్శించిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ చిట్టూరి అమ్మిరాజు, ఆదర్శ రైతు కందరెడ్డి, ఉప సర్పంచ్ తోకల శ్రీనివాస్, తాతపూడి బాబీ, కూటమి నాయకులు చిక్కాల బాబులు, భరత్, శ్రీనివాస్, వంకా అబ్బు, ముమ్మిడి దేవీ నాగేశ్వర రావు, చిక్కాల రాముడు, దూడల సత్తిబాబు ఉన్నారు.

అన్నదాత పోరు' పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : రాష్ట్రంలో యూరియా కొరత పై రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ రైతుల పక్షాన పోరుబాట కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నడుం బిగించింది. ఈ క్రమంలో 9వ తేదీన జరిగే ధర్నా, వినతి పత్రాల కార్యక్రమానికి "అన్నదాత పోరు" పోస్టర్ ను ఆదివారం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాబు, యాదల సతీష్ చంద్ర స్టాలిన్, మార్తి లక్ష్మి, సుబ్బారావు పాల్గొన్నారు.

గెల్లా కేశవ్‌కు ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - కొవ్వూరు : సర్వేపల్లి రాధాకృష్ణ దినోత్సవం పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్లోని ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపికలో పట్టణానికి చెందిన జీకే ఎడ్యుకేషనల్ హెల్త్ కేర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ గెల్లా కేశవకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ అవార్డును పాన్ ఇండియా సంస్థ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ టీచర్స్ ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి,కె వాసుదేవరావు డీఈవో ఎన్ వి వి సత్య నారాయణ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ కృష్ణకుమార్ సీనియర్ జర్నలిస్టు చిలుకూరి శ్రీనివాసరావు సముదాల గురు ప్రసాద్ గుంతం స్వామి,గుంత స్వామిల చేతుల మీదగా అవార్డును అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డ్ ఇచ్చి గెల్లాకేశవను సత్కరించారు. సంస్థ నిర్వాహకులు అద్దంకి రాజుయోనా, ఉపాధ్యాయులు ఆదిత్య కాలేజ్ రెడ్ క్రాస్ సొసైటీ ఇండియా, పాన్ఇండియన్ సోషియో కల్చరల్ అసోసి యేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

విశాలాంధ్ర - దేవరపల్లి : దేవరపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శనివారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది. దేవరపల్లికి చెందిన యాగంటి శ్రీనివాస్ లక్ష్మి పద్మావతి దంపతులు పేటల మీద కూర్చుని కళ్యాణం నిర్వహించారు. ఎర్నగూడెం మహిళా మండల సభ్యులు 41సార్లు ఇప్పటివరకు కళ్యాణ్ మహోత్సవం నిర్వహించారు. స్థానిక పురోహితులు వేదమంత్రాలతో ఘనంగా కళ్యాణం జరిపించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు దంపతులు పర్యవేక్షణలో కల్యాణోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో యాగంటి వెంకటేశ్వరరావు, యాగంటి సాయిబాబు, సుంకర సుబ్రమణ్యం, సుంకర భాస్కరరావు, యాగంటి బుల్లి అబ్బాయి సుంకర దుర్గారావు, కరటూరి శ్రీనివాసరావు, బల్ల సూర్యచక్రం, గద్దె మునేశ్వర రావు, అంబటి సత్యనారాయణ, వెలగా శ్రీనివాసుల, ఎర్నగూడెం మహిళా మండలి సభ్యులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

శోభాయాత్రను విజయవంతం చేసిన వారికి ఎస్పీ కృతజ్ఞతలు

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : జిల్లాలో వినాయక శోభయాత్ర నిమజ్జనాలు, మిలాద్ - ఉన్ - నబీ పండుగ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకల సందర్భంగా జిల్లాలో జరిగిన శోభయాత్ర నిమజ్జనాలు, మిలాద్ - ఉన్ - నబీ పండుగ మత సామరస్యాన్ని చాటి చెప్పాయని, ఈ కార్యక్రమాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేసిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ వేడుకల బందోబస్తు విధులలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిబద్ధతతో, అంకితభావంతో పనిచేశారని కొనియాడారు. ఇతర అన్ని శాఖల అధికారులు కూడా బాగా పని చేశారని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా సహకరించాలని ఆయన అన్నారు.

ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ఆరోగ్యకర సమాజం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, విద్య... వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో ఆదివారం సుమారు రూ. 9 లక్షలు విలువైన ముగ్గురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు, ఒక మహిళకు వైద్యం చేయించుకునేందుకు ఎల్ఓసీ పత్రాన్ని లబ్ధిదారులకు అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ సిటీ నియోజకవర్గంలో ఇంత వరకు 211 మందికి రూ. 2.41 కోట్లు సీఎం సహాయ నిధి ద్వారా అందచేశామని చెప్పారు. తమ ప్రభుత్వం వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆరోగ్యంగా ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సంకల్పమన్నారు. అందుకే ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవలు వర్తించని పేదలకు సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందచేస్తున్నామని చెప్పారు. గత ఐదేళ్ళ వైసీపీ పాలనలో రాజమండ్రిలో సీఎం సహాయ నిధి నుంచి ఒక్కచెక్కు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఇంకా నగరంలో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న వారు 63 మంది ఉన్నారని ఆ అందరికి రెండు నెలల్లోనే నిధులు మంజూరు అవుతాయని తెలిపారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని 15 రోజులకు ఒకసారి సందర్శించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భాస్కర్‌కు అభినందన సభ

విశాలాంధ్ర - కడియం : బీజేపీ మండల కార్యదర్శిగా నియమితులైన భాస్కర్ ఇటువంటి అనేక ఉన్నత పదవులను పొందాలని, బీజేపీ అభివృద్ధికి భాస్కర్ తో సంఘం సభ్యులు వెన్నంటి ఉంటామని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాచర గోపాలకృష్ణ అన్నారు. కడియం మండలం బీజేపీ కార్యదర్శిగా నియమితులైన తాళాబత్తుల భవానీ భాస్కర్‌ను అభినందిస్తూ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి, అభివృద్ధికి తోడ్పడే విశ్వబ్రాహ్మణులు నేటి సమాజంలో ఎంతో వెనుకబడి ఉన్నారని, వారికి తోడ్పాటు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వీరభద్రరావు, గానుగుల కామేశ్వరరావు, వెంకటేశ్వర రావు, మల్లాచారి, ముత్యం, వీరభద్రాచ ర్యులు, బాలకృష్ణ, సత్యనారాయణ, భద్రరావు పాల్గొన్నారు.

సువర్ణవేణికి సర్వేపల్లి రాధాకృష్ణన్ అవార్డు

విశాలాంధ్ర - కడియం : ఉపాధ్యాయ లోకానికి సర్వే పల్లి రాధాకృష్ణన్ ఆదర్శ ప్రాయులని మాజీ పార్లమెంట్ సభ్యుడు ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులు కృష్ణ కుమార్ అధ్యక్షతన ఆదివారం ధర్మంచర కమ్యూనిటీ హాల్లో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విశిష్ట సేవలందించిన ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డ్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కడియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు డాక్టర్ బూసి సువర్ణవేణి ని సర్వేపల్లి రాధాకృష్ణ ఇన్స్పిరేషనల్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉండవల్లి అరుణ్ కుమార్, శాసనమండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి, డిప్యూటీ కలెక్టర్ ఎన్.వి.వి. సత్యనారాయణ, రంపచోడవరం జిల్లా విద్యా శాఖధికారి, అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖధికారి వై మల్లేశ్వరరావు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు, తెలుగు భాష పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురుప్రసాద్, పిన్నమనేని రాంబాబు, ఎస్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరావు, ఉంగరాల వీరభద్రరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన సిబ్బంది, ఎస్ఎంసి చైర్మన్ పాల్గొన్నారు.

జర్నలిస్ట్ భరత్ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి : పోసి కుమార్

విశాలాంధ్ర - కడియం : అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, సీనియర్ జర్నలిస్ట్ ఖండవిల్లి భరత్ కుమార్‌ను రాయవరం మండలం చెల్లూరు గ్రామ టిడిపి అధ్యక్షుడు సిహెచ్ వీర్రాజు చౌదరి ఫోన్ చేసి బెదిరించడం ఆందోళన కలిగించే విషయమని అఖిలభారత దివ్యాంగుల హక్కుల వేదిక జాతీయ కార్యదర్శి, వైసిపి దివ్యాంగుల విభాగం తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తున్న దివ్యాంగుడైన భరత్ ను ఎన్డీఏ కూటమి నాయకుడు వ్యక్తిగత దూషణలకు దిగడం బాధాకరమన్నారు. వీర్రాజు తక్షణమే భరత్ కుమార్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దివ్యాంగ జర్నలిస్టులపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిరంకుశ వైఖరికి నిరసనగా ఛలో చెల్లూరు కు పిలుపునిస్తామని హెచ్చరించారు.

మోడీ, అమిత్‌షా గుప్పెట్లో ఎలక్షన్ కమిషన్

-కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : నేడు దేశంలో ఎన్నికల విధానం అత్యంత దారుణంగా ఉందని, బీజెపి, ఎలక్షన్ కమిషన్ కుమ్మక్కయ్యి నేడు ప్రజా స్వామ్యాన్ని భ్రష్టు పట్టించారని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మోడీ, అమిత్ షాల తొత్తుగా ఎలక్షన్ కమిషన్ నడుచు కుంటుందన్నారు. ఎన్డీయే 2019, 2024 లలో దొంగ ఓట్లతో గెలిచిందన్నారు. 2019లో 115 లోక్ సభ స్థానాలలో ఈవియంలను టాంపరింగ్ చేశారని, ఎలక్షన్ కమిషన్ ను మోడీ, అమిత్ షా చెప్పు చేతల్లో ఉంచుకుని, వారికిష్టమొచ్చినట్లు ఆడిస్తున్నారన్నారు. గతంలో ఎన్నికల ప్రధాన అధికారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నియమించే వారని, కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. ఎన్ని కల విధానంలో మార్పు జర గాల్సిన అవసరం ఉం దని ఆయన అన్నారు. అలాగే రష్యా నుంచి తక్కువ ధరకు దిగుమతి చేసుకుంటున్న క్రూడాయిల్‌ను మోడీ, అమి త్ షాలు తన సొంత వ్యక్తు లకు కట్టబెట్టి ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. అలాగే 100 కోట్లకు పైగా బ్యాంకుల్లో అప్పున్నవారి (ఎన్‌పిఏ లను) దాదాపు పద్నాలు గున్నర లక్షల కోట్ల రూపా యలను నిర్మలా సీతారామన్ రద్దు చేశారని, ఏ ప్రాతి పదికన అంత మొత్తంలో సొమ్ము ను రద్దు చేశారని ఆయన ప్రశ్నించారు. బిజెపి పది శాతం ముడుపులు తీసుకుని ఈ వ్యవహారం నడిపించిందని ఆయన ఎద్దేవా చేశారు. ఇక రాష్ట్రంలో చంద్రబాబు నాయుడి పాలన ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. పది హేను సంవత్సరాలు అధికారంలో ఉండి రాష్ట్రానికి ఏమీ చేయలేని చంద్రబాబు నాయుడు ఇపుడు రెండు సంవత్సరాలలో రాష్ట్ర భవిష్యత్‌ను మార్చేస్తానని ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు తాజాగా వాట్సాప్ పరిపాలన అంటూ కొత్త నినాదం మొదలు పెట్టారని, నిజానికది వాట్సాప్ పాలన కాదని, వాటాల పాలనని ఆయన విమర్శించారు. నేడు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం తగ్గి చంద్రస్వామ్యం నడుస్తుందన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల పట్ల ప్రతిపక్ష పార్టీలను కూడా మాట్లాడనీయడంలేదని, నిరసన ప్రదర్శనలు, పాదయాత్రలు చేస్తున్నా వాటిని ఆదిలోనే ఆపేస్తున్నారని ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని ఆయన ప్రశ్నించారు. ఎరువులను బ్లాక్ మార్కెట్లో తరలించి, తాత్కాలిక కొరతను సృష్టిస్తున్నారని, రాష్ట్రంలో ఉన్న చేతకాని ప్రభుత్వానికి ఇదొక గొప్ప నిదర్శనమని ఆయన తీవ్రంగా విమర్శించారు.

రైతులకు యూరియా కొరత లేదు : ఆర్డీవో

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన మండలంలోని 4200 ఎకరాలలో వరి పంట సాగు చేస్తుండగా 380 టన్నుల యూరియా అవసరం ఉందని, ఆదివారం నాటికి మూడు విడతలుగా 160 టన్నుల యూరియా రైతులకు సరఫరా చేసామని అమలాపురం ఆర్డీవో కె మాధవి తెలిపారు. మండలంలో యూరియా సరఫరాపై ఆదివారం ఆమె సమీక్షించారు. రెండు రోజులలో మరో 50 టన్నుల యూరియా రైతుల కోసం అందుబాటులో వస్తుందని కొరత లేదన్నారు. మార్కెట్లో నానో యూరియా కూడా అందుబాటులో ఉందని 2,3వ విడతలో వరి పంటలో నానో యూరియా వినియోగించుకోవచ్చని రైతులను ఆర్డీవో కోరారు. రానున్న 10 రోజులలో మరో 160 టన్నుల యూరియా సరఫరా చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బి మృదుల, మండల తహశీల్దార్ ఎమ్‌వీఎస్ సుబ్బలక్ష్మీ, మండల వ్యవసాయ అధికారి, రైతులు పాల్గొన్నారు.

సుబ్బారావుకు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - గండేపల్లి : మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ మెకానికల్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా యర్రా ప్రగడ కృష్ణ శ్రీనివాస సుబ్బారావు (వైకెఎస్ సుబ్బారావు)కు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడం అభినందనీయం ఆనందదాయకం అని యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డా నల్లమిల్లి సతీష్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తమ ఆదిత్య యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్న డా సుబ్బారావు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటి ఉ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా అవార్డు పొందడం గర్వకారణం అని డా సతీష్ రెడ్డి అన్నారు. ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డా నల్లమిల్లి శేషారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి అని సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులు సారథులు అని ఆ వృత్తిలో గుర్తింపు రావడం అభినందనీయం అని ఉపాధ్యాయులకు అవార్డులు మరింత బాధ్యత పెంచుతాయని అన్నారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రో ఎంబి శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్లు డా ఎస్ రమాశ్రీ, డా ఏ రమేష్, డా రవి తంగజం, రిజిస్ట్రార్ డా జి సురేష్, ప్రిన్సిపల్స్ డా కె రవిశంకర్, ఎస్‌టివిఎస్ కుమార్, వివిధ విభాగాల డీన్‌లు, విభాగాధిపతులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

పెద్ద కొడుకులా పవన్ కళ్యాణ్

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ పెద్ద కొడుకులా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదుకుంటున్నారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు డిసిసిబి బ్యాంక్ చైర్మన్ తుమ్మల బాబు, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఎమ్మెల్యేగా తనకు జీతం పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు అందజేయాలని ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ తన జీతాన్ని తల్లిదండ్రులు లేని పిల్లలకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం తుమ్మల బాబు, పెండెం దొరబాబు క్రియాశీలక కార్యకర్తల ద్వారా నేరుగా లబ్ధిదారు ఇళ్లకు వెళ్లి అందించారు. అనారోగ్యం పాడిన పడి ఇబ్బందులు పడుతున్న 38 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తుమ్మల బాబు దొరబాబు క్రియాశీలక కార్యకర్తల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరి డెల్టా చైర్మన్ మొరాలశెట్టి సునీల్ కుమార్, ఓదూరి నాగేశ్వరరావు, ఓదూరి కిషోర్, మామిడాల సూరిబాబు, టైల్స్ బాబీ, బొజ్జ రాంప్రసాద్, బొజ్జ కుమార్, కొట్టేటి రాజేష్, మొగిలి రాజా నాయుడు, గరగ తాతాజీ, పిల్లా రమ్యజ్యోతి, జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఫారెస్ట్ ఆఫీసర్ ప్రిలిమినరీ పరీక్ష

విశాలాంధ్ర - కరప : కరపలో ఫారెస్ట్ రేంజ్ బీట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎస్పై టి సునీత పర్యవేక్షణలో ప్రశాంతంగా జరగాయని తెలిపారు. ఎటువంటి మాస్ కాపీ జరగకుండా పోలీసులు బందోబస్తు మధ్య ప్రశాంతంగా జరిగాయన్నారు. ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 సమయానికి పరీక్షలు ముగిశాయని అన్నారు.

గ్రామాల్లో అలయన్స్ సేవలు విస్తృతపరచాలి

విశాలాంధ్ర - కాకినాడ : గ్రామాల్లో అలయన్స్ సేవలు విస్తృత పరచాలని అందరికీ అవగాహన కల్పించాలని మన అలయన్స్ అంచె అంతర్జాతీయ సంస్థ మన భారతదేశం లోనే ఉద్భవించిందని అలయన్స్ క్లబ్స్ పూర్వ అంత ర్జాతీయ అధ్యక్షులు వ్యవస్థాపకులు అల్లె బి తిరు పతి రాజు అన్నారు. స్థానిక కాస్మో పాలిటన్ క్లబ్ లో అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శ్రీ పద్మ రామ్ క్లబ్ ప్రతిష్టాపన మహోత్సవంలో తెలగాని వీర భద్రరావు అధ్యక్షులుగా, కాకరపల్లి శ్రీనివాసరావు కార్యదర్శిగా, ఎస్ కృష్ణవేణి కోశాధికారిగా, వీఆర్వోగా కొమ్మన తాతారావు క్లబ్ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ పద్మారామ్ క్లబ్ పూర్వ అధ్య క్షులు పెంకె శివకుమార్ అధ్యక్ష తన జరిగిన కార్యక్రమాన్ని పూర్వ అంతర్జాతీయ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ అల యన్స్ 106 జిల్లాలో ఇంకా సభ్యుల సంఖ్య పెంచుతామని, అలాగే ఇతర జిల్లాల్లో కూడా క్లబ్స్ స్థాపిస్తామని, క్లబ్స్ విధి విధానాలను వివరంగా సభ్యులకు తెలియచేశారు. తిరుపతి రాజు మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సేవా సంస్థలు సభ్యులుగా ఉండటం మంచి సేవా కార్యక్రమాల్లో మన వంతు భాగస్వామి అయ్యాం అనే తృప్తిని మనం పొందవచ్చు అన్నారు. గవర్నర్ పెంకె గోవిందరాజు మాట్లా డుతూ ఎక్కువ జీవిత కాల సభ్యులను త్వరలోనే చేరుస్తామని చెప్పారు. ఈ నెలలో కోయం బత్తూ ర్‌లో జరిగే సౌత్ ఇం డియా మల్టిపుల్ కౌన్సిల్ సమావేశానికి ఉపగవర్నర్లు అంతర్జా తీయ నాయకులు విధిగా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ గవర్నర్ అల్లె మునిఒడ్డి పద్మావతి, ఉప గవర్నర్ కెవివి సత్యనారాయణ, మల్టిపుల్ కోఆర్డినేటర్ సతీష్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ కిరణ్ కుమార్, రీజియన్ సిహెచ్ వి వర ప్రసాద్, బివిఎన్ ప్రసాద్, తెలగాని వెంకట్రావు, స్మార్ట్ సిటీ క్లబ్ సభ్యులు, స్వాతి హెల్పింగ్ హాం డ్స్ క్లబ్ అధ్యక్షులు వికాస్ శ్రీరాములు, వసం ఉపేంద్రనాథ్ సరళకుమారి పాల్గొన్నారు.

కృషి, పట్టుదలే శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ విజయాలు

విశాలాంధ్ర - కాకినాడ : విద్యార్థులు చూపిన కృషి అధ్యాపకుల పట్టుదల కలయికతో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ విజయాలు సాధించిందని శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ అధినేత గుంటూరు తణుకులు (శ్యామ్) అన్నారు. ఎందరో ఉద్యోగస్తులను అందివ్వాలని తపనతో 2001 లో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ అనే సంస్థను స్థాపించి ఎందరో ఉద్యోగులుగా తీర్చిదిద్దడంలో తమ సంస్థ ఎనలేని పాత్ర ఉందని శ్యామ్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆదివారం విద్యుత్ నగర్లో ఏపీ పోలీస్ కానిస్టేబుల్స్ విజేతల సభ, శ్యాం ఇన్‌స్టిట్యూట్ 25 సంవత్సరాల రజతోత్సవ వేడుకల కార్యక్రమాన్ని సంస్థ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో విజయం సాధించి ఉద్యోగం పొందిన విద్యార్థులందరికీ ప్రత్యేకంగా సన్మానం వారి తల్లిదండ్రులకు అభినందనల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్యామ్ 25 ఏళ్ల తన సంస్థ పనితీరు విజయాలను వివరించారు. ఎంతోమందికి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగం కల్పించాలని వారి జీవితాన్ని ఉన్నత స్థాయిలో చేర్చాలనే లక్ష్యంతో ఈ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేశామన్నారు. చిన్న ప్రదేశంలో ఏర్పాటు అయినా తమ సంస్థ అంచెలంచెలుగా ఎదిగి నేడు పెద్ద సంస్థగా మారిం దన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన విద్యార్థులు అందరికీ ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వ హించారు. ఆంధ్ర తెలంగాణలో మొదటి స్థానం సాధించిన విశాఖ జిల్లా అచ్యుతాపురం దొప్పెర్ల గ్రామానికి చెందిన జి నానాజీని, మొదటి స్థానం పొందిన యువతుల్లో విజయనగరం జిల్లా గడసరి గ్రామానికి చెందిన జి రమ్య మాధురి, అనకాపల్లి జిల్లా అచ్చుతాపురం మండలం గుడివడక గ్రామానికి చెందిన ఏపీఎస్పీ స్టేట్ టాపర్ ఎం అచ్యుతరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చాలా పేద కుటుంబానికి చెందినవారమే కాక తమ కుటుంబాలు ఒక్కొక్కసారి తిండి దొరకని పరిస్థితుల్లో కూడా పస్తులు ఉన్న సంగతులను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు తమలాగే రాణించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అలీ, మదీనా, శేఖర్, గోవర్ధన్, శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ సేవలు స్ఫూర్తిదాయకం



విశాలాంధ్ర - పెదపూడి : సమాజహితం కోరుతూ అనేక మంచి సంక్షేమ కార్యక్రమాలను చేప డుతూ పేద ప్రజలకు సాయం అందిస్తూ మానవ సేవే మాధవ సేవగా వాసవి ఆదర్శ క్లబ్ చేస్తున్న సేవ కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ప్రముఖ దస్తావేజుల లేఖరి, సీనియర్ పాత్రికేయులు కర్రి నాగేశ్వరరెడ్డి అన్నారు. ఆదివారం అనపర్తి వాసవి ఆదర్శ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి వారోత్సవాల్లో భాగంగా నాగిరెడ్డిని ఘనంగా సత్కరించారు. వాసవి ఆదర్శ క్లబ్ అనపర్తి శాఖ అధ్యక్షురాలు మన్యం పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర చాల కీలకమని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న పాత్రికేయులకు అభినందనలు తెలిపారు. అనంతరం కర్రి నాగేశ్వరరెడ్డిని దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు చెక్కా గౌరి, చెక్కా సునీత, వెత్సా రత్నకుమారి, గ్రంధి సుజాత, కంచర్ల శ్రీదేవి పాల్గొన్నారు.

ఎంపీడీవోకు ఏపీడీగా పదోన్నతి

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం మండల పరిషత్తు ఎంపీడీవోగా పనిచేస్తున్న ఇ మహేశ్వర రావుకు ఏపీడీగా(డీఎల్‌డీవో కేడర్) పదోన్నతి వచ్చింది. ఆయన్ని పి గన్నవరం డివిజన్ డ్వామా ఏపీడీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. ఈయన కొత్తపేట, కడియం, కోరుకొండ తదితర మండలాల్లో ఎంపీడీవోగా సేవలందించారు. మహేశ్వర రావును పలువురు అభినందించారు.

రేపు వైసీపీ రైతు పోరు : దవులూరి

విశాలాంధ్ర - సామర్లకోట : వైస్సార్సీపీ పార్టీ పిలుపు మేరకు పెద్దాపురం డివిజన్ స్థాయిలో జరుగబోయే అన్నదాత పోరు కార్యక్రమం పోస్టర్‌ను పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ దవులూరి దొరబాబు సామర్లకోట వైసిపి పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భముగా దొరబాబు మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలకు రైతులకు బాసటగా నిలిచేందుకు 9వ తేదీ మంగళవారం పెద్దాపురం జరుగబోయే అన్నదాత పోరు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దొరబాబు అన్నారు. నియోజకవర్గాల ముఖ్య నాయకులు, రైతులతో కలిసి పెద్దాపురం మున్సిపల్ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేయనున్నట్టు దొరబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొని విజయవంతం చేయాలనీ పార్టీ శ్రేణులకు, కార్యాకర్తలకు పిలిపు నిచ్చారు.

వెంకయ్యనాయుడుకు బాలరాముని విగ్రహం బహూకరణ

విశాలాంధ్ర - మండపేట : భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకు పట్టణానికి చెందిన ప్రముఖ శిల్పి వాసా శ్రీనివాస్ బాలరాముని విగ్రహాన్ని బహూకరించారు. గన్నవరంలోని స్వర్ణ భారత్ ట్రస్టులో బీజేపీ సీనియర్ నాయకుడు వల్లూరి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతిని శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పంచ లోహాలతో తయారు చేసిన బాలరాముని విగ్రహాన్ని జ్ఞాపికగా అందించారు. శ్రీనివాస్ కళానైపుణ్యాన్ని ప్రశంసించిన ఉప రాష్ట్రపతి, ఎంతో అందంగా తయారైన విగ్రహాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుక్కపల్లి నాగేశ్వరరావు, అయోధ్య తెలుగు వారి నిత్యాన్నదానం ట్రస్ట్ నిర్వాహకులు చల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆదిత్యలో ప్రశాంతంగా ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఎగ్జామ్స్

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం. ఏపిపిఎస్‌సి ఆధ్వర్యంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ సెక్షన్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి నిర్వహించిన పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలియజేసారు. ఈ పరీక్షల నిర్వహణను పరిశీలించిన ఏపిపిఎస్‌సి చైర్మన్ అనురాధ, పెద్దాపురం ఆర్‌డిఓ కె శ్రీరమణి పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆదిత్య విశ్వవిద్యాలయం క్యాంపస్‌లో మొత్తం పది సెంటర్లలో 6648 మంది పరీక్షలు వ్రాయవలసి ఉండగా 5895 మంది హాజరయ్యారు. 753 మంది పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు డా శ్రీని వాస రెడ్డి తెలిపారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరి రాజు నేతృత్వంలో జగ్గంపేట సిఐ వైఆర్‌కె శ్రీనివాస్, గండేపల్లి ఎస్ఐ శివ నాగబాబు, జగ్గంపేట ఎస్ఐ రఘునందన్ రావు, కిర్లంపూడి ఎస్ఐ సతీ ష్‌తో పాటు సుమారు 100 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఆదిత్య యాజమాన్యం అభ్యర్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్నిరకాల ఏర్పాట్లు చేయడం అధికారులు, అభ్యర్ధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

యధావిధిగా పీజీఆర్ఎస్ : కలెక్టర్

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో సెప్టెంబర్ 8వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి అర్జీలను Meekosam.ap.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీ దార్లు వారి యొక్క అర్జీల యొక్క స్థితి తెలుసుకోవాలన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

దాలిపర్తి, పండూరికు సన్మానం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక కార్యకర్త దాలిపర్తి వేమనకు, , తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త పండూరి అప్పారావు కు, "రాష్ట్ర కుమ్మర శాలివాహన వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరె క్టర్లుగా," కూటమి ప్రభుత్వం నామినేట్ చేసిన సందర్భంగా, కుమ్మర శాలి వాహన సంఘ నాయకులు మెరుగుమిల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మోరంపూడి లోని వారి నివాసం యందు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దాలిపర్తి వేమన మాట్లాడుతూ ఈ బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కూటమి నాయకులందరికీ మరియు ముఖ్యంగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కి కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ, కుమ్మర సామాజిక వర్గానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రయోజనాలను అందించుట లో కృషి చేస్తూ, తెలుగుదేశం పార్టీ ఉన్నతికి మరింతగా కృషి చేస్తానని ఈ సందర్భంగా దాలిపర్తి వేమన తెలియజేయడం జరిగింది. పండూరి అప్పారావు గారు మాట్లాడుతూ తనకు పార్టీ అప్పగించిన పనులను చేస్తూ, కుమ్మరి కులానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశానికి కుల సంఘ నాయకులు మెరుగుమిల్లి సత్యనారాయణ, పేరూరి గంగాధరం, డాక్టర్ వడయార్, శ్రీకాకుళపు దుర్గాప్రసాద్, ఏడిద శ్రీనివాసరావు, కొత్తూరి దుర్గారావు, పెరవలి బుజ్జి, టీవీ రావు, పి.పెద్ది రాజు, దేవగుప్తాపు లక్ష్మణరావు, కాళేశ్వరరావు, పి.శేషాద్రి, దాన శంకర్, తాతారావు, పి.సత్తిబాబు, ప్రవీణ్, కొండేటి రమణ, నాయకులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎరువుల పంపిణీ

విశాలాంధ్ర - అమలాపురం : అన్నదాతల క్షేమం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి అత్యంత పారదర్శకంగా జవాబు దారీతనంతో ఎరువులను పం పిణీ చేస్తోందని. ఎక్కడా ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా పర్యవేక్షించాలని ఆర్డీవో కొత్త మాధవి, రెవెన్యూ వ్యవసాయ, ఉద్యాన, సహకార సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం కాట్రేనికోన మండలం కందికుప్ప పల్లం కుర్రు, ఐ పోలవరం మండలం జి వేమవరం గుత్తెనదీవి తదితర ప్రాంతాలలో విస్తృతంగా ఆమె పర్యటించి ప్రసంగిస్తూ ఫార్మర్ ఔట్రీచ్ కార్యక్రమాల నిర్వహణ ద్వారా రైతులకు ఎరువుల సరఫరా విషయంలో ప్రభు త్వం అండగా ఉంటుందని భరోసా ఇస్తోందన్నారు. జిల్లాలో యూరి యాతో పాటు వివిధ రకాల ఎరువులు అవసరాల మేరకు అందుబాటులో ఉన్నాయని ప్రణాళిక ప్రకారం సరఫరా చేయడంలో కొద్దిపాటి జాప్యాలు ఎదురయ్యాయని వాటిని వెంటనే సరిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎరువులు సరఫరా విషయంలో ముందుగా ఖరీఫ్ సీజన్‌కు తొలి ప్రాధాన్యతనిచ్చి తదుపరి ఉద్యాన పంటలకు రెండో ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. సరఫరా విషయంలో ఎవరు ఆందోళన అపోహలు చెందాల్సిన అవసరం లేదన్నారు. తమ సమీ పంలోని సొసైటీ వివరాలతో పాటు ప్రస్తుతం సొసైటీలో ఎంతమేరకు ఎరువులు ఉన్నాయి. ఏఏ రకమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయి. మరో వారం రోజుల్లో ఎంత మొత్తం ఎరువులు కొత్తగా వస్తాయి. తదితర అంశాలను తెలియజేయడంతో పాటు ఏ దశలో ఎంతమేరకు, యూరియాను, ఎరువులను ఉపయోగించాలనే దానిపైన అవగా హన కల్పించాలన్నారు. డబ్బు ఆదాతో పాటు పర్యా వరణ పరిరక్షణకు, నేల సారాన్ని కాపాడు కునేం దుకు అందుబాటులోకి వచ్చిన నానో యూరియా వినియోగంపైనా ప్రయోజనాలపైనా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామ వ్యవ సాయ సహాయకులతో పాటు వివిధ స్థాయిలోని వ్యవసాయ అధికారులు ఉద్యాన అధికారులు, సిబ్బంది అన్నదాతలకు అవగాహన పెంచాలని సరైన సమాచారం అందించి రైతులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిఆర్ఓ ఆదేశించారు. సరైన మోతాదులో యూరియాని అందించాలనీ ఎలాంటి దుర్వినియోగం, వృధా చేయరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంబంధిత రైతు సేవ కేంద్రాలు, పిఎసిఎస్, డిసిఎంఎస్లకు 70 శాతం, ప్రైవేటికి 30 శాతం యూరియా అందజేసేలా చర్యలు తీసుకోన్నామన్నారు. మండల వ్యవసాయ అధికారులు, తహసీల్దారులు షాపులకి వెళ్లి యూరియా, ఎరువుల పంపిణీ తనిఖీ చేయాలన్నారు. యూరియా అమ్మకాలలో అవకతవకలకు పాల్పడితే కేసులను బనాయిస్తామన్నారు. అందరికీ ఎరువులు అందుతాయనే భరోసాను రైతులకు కల్గించాలని చెప్పారు. చెక్ పోస్టల వద్ద అక్రమ రవాణా అరికట్టేందుకు నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి గౌతమ్, తాసిల్దార్లు సుబ్బలక్ష్మి, సుజాత మండల సహకార వ్యవసాయ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల ఉద్యమం ఉధృతం

విశాలాంధ్ర - అమలాపురం : ఆంధ్ర ఆటో వాలా యూనియన్ కార్మికులు ఉద్యమం ఉధృతం చేయాలని యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు సత్తిబాబు పిలుపు నిచ్చారు. ఈ నెల 8వ తేదీన రాపిడో-ఉబర్ ఆపరేషన్స్‌ను నిలువరించాలని నిరసన ప్రదర్శన. 12వతేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 24 గంటల సాముహిక నిరహార దీక్షలు చేపట్టాలని ఆదివారం ఉదయం 9.30 గంటలకు అమలాపురం గొల్లగుడెంలో జరిగిన అత్యవసర సమావేశం యూనియన్ అధ్యక్షుడు వాసం శెట్టి సత్తిరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం ఎజెండాను ఊటాల వెంకటేష్ ప్రవేశ పెట్టా రు. కె సత్తిబాబు ముఖ్య అతిథిగా హాజర య్యారు. భవిష్యత్తు ఉద్యమ దిశానిర్దేశం చేసారు. యూని యన్ గత సమావేశం పిలుపు మేరకు ఈ నెల 2వ తేదీ నుంచి ఆటోకి నల్లజెండా కట్టి డ్రైవర్స్ అందరూ నల్ల బ్యాడ్జిలు ధరించి మౌనంగా నిరసన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటి వరకు ప్రభు త్వం స్పందించని పక్షంలో ఆటో కార్మికులు జీవన కొరకు పోరా టం తీవ్రతరం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించడం జరిగింది. అదే విధంగా స్త్రీ శక్తి ఉచిత బస్సుతో సతమత అవుతున్న ఆటో డ్రైవర్‌కు గోరు చుట్టు పై రోకటి పోటు అన్న చందంగా రాపిడో, ఉబర్ యాప్‌లు ఆన్ లైన్ ఆపరేషన్స్ ప్రైవేటు ట్రావెల్స్ యాప్‌లు రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీకి అను సంధానం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వమే ఒక యాప్ క్రియేట్ చేసి ఆటో కార్మికులకు ఉపాధి కల్పిం చాలని డిమాండ్ చేస్తూ 8వ తేదీన నిరసన ప్రద ర్శన చేపట్టాలని. రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచిన పది డిమాండ్స్ సాధనకు యాక్షన్ ప్లాన్ చేస్తు ఈ నెల 12వ తేదీన జిల్లా వ్యాప్తంగా 24 గంటల పాటు నిరవధిక నిరశన సామూహిక నిరాహార దీక్షలు చేపట్టాలని యూనియన్ పిలుపు ఇచ్చింది అని జిల్లా అధ్యక్షులు వాసంశెట్టి సత్తి రాజు-జనరల్ సెక్రటరీ ఊటాల వెంకటేష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

కళాశాల రహదారి నిర్మాణంలో ఎమ్మెల్యే చొరవ

- రెండు కోట్లతో భవనాల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురంలో ఎన్నో దశాబ్దాలగా డిగ్రీ కళాశాల లేక పేద విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పంపించి అమలాపురంలో పేద విద్యార్థులకు తీరని కలగా మిగిలి పోయిన అమలాపురంలో డిగ్రీ కళాశాలను సాకారం చేశారు. ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగు రోజులు క్రితం ప్రారంభం అయ్యింది. పేరూరు హైస్కూల్ గ్రౌండ్‌లో రెండు కోట్లతో డిగ్రీ కళా శాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే ఆనందరావు దూకుడు పెంచారు. దానికి సంబందించిన నిధులు సాధించారు. రెండు నెలల్లో శాశ్వ త భవనాల శంకుస్థాపనకు ఎమ్మెల్యే ప్రణాళికలు రచిస్తున్నారు. హైవేకు అనుకుని వున్న స్కూల్ రహదారి రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. 20 తరగతి గదులతో తొలి విడత నిర్మాణం చేస్తారు. సరవేగంగా జరుగుతున్న ఈ కళాశాలలో డిగ్రీ చదువు కు నేందు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న ఎంతోమంది పేద విద్యార్థు లతో పాటు వేలమంది విద్యార్థుల కల సాకారం చేసినందుకు ఎమ్మెల్యే ఆనందరావు వేల కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఈ సరస్వతీ మందిరాన్ని పూర్తిచేసి పేద విద్యార్థులకు డిగ్రీలు అందించాలన్న ఆశయంతో ఎమ్మెల్యే నిర్విరామంగా కృషి చేస్తున్నారు.

ముదునూరికి వైసీపీ నేతల సంఘీభావం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు తండ్రి రామరాజు పై ఇటీవల రాజకీయ కక్షలో భాగంగా మహిళతో అక్రమ కేసు బనాయించడంపై ఉభయగోదావరి జిల్లాల నుండి వైసీపీ నేతలు ఆదివారం మురళి రాజు స్వగ్రామం ధర్మవరంలో ఆయన నివాసం వచ్చి సంఘీభావం తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్ని రాజకీయ కుట్రలు చేసిన పార్టీ తరపున అండగా నిలుస్తామని మురళి రాజుకు భరోసా కల్పించారు. ఈ పరిణామంపై అమలాపురానికి చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు జొన్నూరి బాబి ముఖ్య నాయకులు, పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి గుడాల హరి గోపాలరావు (గోపి), రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ మహిళా విభాగం ప్రదాన కార్యదర్శి, కాకినాడ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఇన్చార్జి కర్రా జయ సరిత, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు, యువజన విభాగం ప్రదాన కార్యదర్శి దేవ రాజేష్, సివియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు తదితరులు కలిసి ముదునూరి మురళీ కృష్ణ రాజు నివాసానికి వెళ్లి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. కష్ట కాలంలో తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికి మురళీ రాజు కృతజ్ఞతలు తెలిపారు.

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు పోయినవి

కొవ్వూరు మండలం, కొవ్వూరు పట్టణం దవళవారి వీధిలోని డోర్ నెం: 3-5-11కు చెందిన **దవళ నాగేశ్వరరావు తండ్రి: (లేటు) నారాయణ** అను నా యొక్క భూమికి అనగా య.1-35 12 సెంట్ల భూమికి సంబంధించిన **డాక్యుమెంట్ నెం: అర్.ఎస్.నెం: 1006/1984** ప్రకారం అర్.ఎస్.నెం: **278/3 ది.05-09-2025 ఉదయం 10.30 ని॥లకు** నా పత్రాలను జిరాక్స్ నిమిత్తం కొవ్వూరులోని నా నివాసం నుండి కొవ్వూరు మార్కెట్ సెంటర్‌కు వెళ్తున్నప్పుడు ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు పోగోట్టుకు న్నాను. వాటి కొసం వెదకినాను అయినను దొరకలేదు. నేను పైన తెలిపిన నెంబర్లుతో కూడిన నా యొక్క డాక్యుమెంట్లను ఏ బ్యాంక్‌కు గాని, ప్రయివేటు వ్యక్తులకు గాని, ఆర్థిక సంస్థలో కాని తాకట్టు పెట్టియుండలేదు. కావున ఇదే విషయం పోలీసులు వారికి రిపోర్టు రూపంలో అందజేయడం జరిగింది. కనుక పైన తెలిపిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికితే తిరిగి ఇవ్వగలరని విజ్ఞప్తి చేస్తున్నాను. ఏదైనా లిటిగేషన్ చేసిన ఎడల చట్ట ప్రకారం తీసుకునే యాపత్ చర్యలకు బాధ్యులు అగుదరని పత్రికా ప్రకటన ద్వారా తెలుపుకుంటున్నాను.

దవళ నాగేశ్వరరావు తండ్రి: (లేటు) నారాయణ
డోర్ నెం: 3-5-11, దవళ వారి వీధి
కొవ్వూరు పట్టణం, కొవ్వూరు
ఫోన్ నెం: 9010460416, 9346744656

రైతులకు అందుబాటులో యూరియా
కలెక్టర్ ప్రశాంతి

విశాలాంధ్ర- కొవ్వూరు: రైతుల అవసరాలకు సరిపడ్డ యూరియా నిలవలు ఉన్నాయని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. కొవ్వూరు మండలం పసివేదల గ్రామంలో ఉన్న సొసైటీని ఆదివారం తనిఖీ చేశారు. అనంతరం వివిధ పంట లలో యూరియా వాడకం, సరఫరా గురించి రైతులతో ముఖాముఖి నిర్వ హించారు. కలెక్టర్ మాట్లాడుతూ యూరియా కొరత లేదని రైతులందరికీ సరి పడా యూరియా అందిస్తామని తెలియజేశారు. అలాగే అవసరం మేరకే యూరియా పంటలకు వాడాలని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులని ప్రోత్సహిం చాలని వారు పండించే ధాన్యం రైతులు అందరూ కూడా వాడాలని కోరారు. రైతుల సమస్యలకు ఏవైనా ఉంటే 8977935611 ఫోన్ నెంబరుకు తెలియ జేయాలి అన్నారు. ఈ కార్యక్రమానికి కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ , వ్యవసాయ సహాయ సంచాల కులు శ్రీ సి హెచ్ శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ అధికారి పసివదల సొసైటీ అధ్యక్షులు గారపాటి రామచంద్రరావు, కొవ్వూరు మండల వ్యవసాయ అధికారి ఏ గంగాధర్, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించాలి
కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర - భీమవరం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశం చారు. ఆదివారం భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి, రోగు లతో స్వయంగా మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. చికిత్స పొందుతున్న వారు ఆసుపత్రి సేవలు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కలెక్టర్ వైద్యులను అభినం దిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రికి పేద, మధ్యతరగతి వర్గాలు ప్రజలు వైద్యానికి వస్తారని వారిని మర్యాదతో పలకరించడంతోపాటు, మంచి సేవలు అందించాలని సూచిం చారు. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రభుత్వ ఆసు పత్రి లలో అందుతున్న వైద్య సేవ లలో మీ అందరి కృషి వలన రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో ఉన్నామని, ఇదే స్ఫూర్తిని ఇకముందు కూడా మెరుగైన సేవలను ప్రజలకు అందించా లన్నారు. ఆసుపత్రి సందర్శన సమయంలో ఆస్పత్రి సూపరిం టెండెంట్ లక్ష్మణ్ గీతానంద్, ఆర్ ఎం ఓ డాక్టర్ కే.ప్రవీణ్ కుమార్, డాక్టర్ సుబ్బలక్ష్మి, డాక్టర్ పద్మ ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలు యధావిధిగా అమలు చేయాలి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అనుబంధ సంఘం సమావేశం ఆదివారం కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టి అన్నవరం అధ్యక్షతన జరి గింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏపీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నెలవారి సమావేశం ప్రతినెల మొదటి ఆదివారం జరుగుతుందని, ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరిం చబడతాయని, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఉంటే యూనియన్ సమావేశానికి హాజరై తమ సమస్యలు తెలియజేయవచ్చని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులుగా నమోదు చేసుకున్న కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేశామని, కార్డులు నమోదు చేసుకోకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రం లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు యధావిధిగా అమలు చేస్తామని వాగ్దానం ఇచ్చా రని, సంవత్సరం ఆరు నెలలు పూర్తయిన అమలు చేయడంలో విఫలమయ్యారని, ఇప్పటికైనా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని అమలు చేసి బోర్డు ద్వారా యధా విధిగా సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు స్పందించాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలు భవన నిర్మాణ కార్మికులకు అమలు చేస్తున్నారని, తెలం గాణ రాష్ట్రం వల్లే ఆంధ్ర రాష్ట్రంలో సంక్షేమ పథ కాలు యధావిధిగా అమలు చేయాలని, ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వం వెంటనే స్పందించి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల అమలు చేసి భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదు కోవాలని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులు పనులు రిస్క్‌తో కూడినవని, అపార్ట్మెంట్ నిర్మాణాల్లో పనిచేస్తుండగా పరంజులు పై నుండి పడిపోయిన ప్రభుత్వం తరఫున ఆర్థిక సహాయం అందడం లేదని, సంక్షేమ బోర్డు ద్వారా పథకాల అమలు చేస్తే కార్మికులకు భరోసా ఉంటుందని, ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు స్పందిం చాలని అన్నారు. ఉన్న సొంత ఊర్లలో నిర్మాణ రంగ కార్మికులకు ఉపాధి లేక వలసలు వెళ్లే పరి స్థితి వస్తుందని, కానీ ఇంజనీర్లు, బిల్డర్లు, ఇతర రాష్ట్రాలు బీహార్, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తదితర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకొచ్చి తక్కువ వేతనాలు ఇచ్చి వారిచే పనులు చేపించు కుంటున్నారని, అవి ఇప్పటికైనా మానుకోవాలని లేకుంటే యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో వారిని ఎదుర్కొంటామని ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్ర మంలో విప్పర్తి పశుపతి, వెంకటరమణ, కడియాల శ్రీనివాస్, వెంకీ, సురేష్, రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్యశాల

■ వర్షం పడితే వైద్యాధికారికి నిలువ నీడ కరువు

విశాలాంధ్ర - సీతానగరం: శిథిలా వస్థలో పశు వైద్యశాల పరిస్థితి. మండలంలో చినకొండేపూడి గ్రామం లోని పశు వైద్యశాల పరిస్థితి అగమ్య గోచరంగా ఉంది. అనడంలో సందేహం లేదు. మండల వ్యాప్తంగా అధి కారిక లెక్కల ప్రకారం 12500 పశువులు ఉన్నాయి. అయితే ఈ మండలంలో ప్రధానంగా వ్యవసాయం, పశువులు పెంపకం ప్రధాన వృత్తులుగా జీవనం సాగిస్తు న్నారు. అయితే 1982లో నిర్మించిన ఈ భవనంలోనే పశు వైద్యం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన ఈ భవనం స్థితిగతులు మారక పోగా నానాటికి భవనం శిథిలావస్థకు చేరింది అనడంలో అతిశయోక్తి లేదు. విధులు నిర్వ హిస్తున్న పశు వైద్య అధికారి పశు వైద్యశాలలో కూర్చొనే చోట వర్షం పడుతుంది అంటేనే భవనం పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతుంది. ఈ భవన పరిస్థితి తెలపడానికి ఇంకో ఉదాహరణ కొద్ది రోజుల క్రితం మందులను నిల్వ చేసే ఫ్రీజర్ లో ఎలుకలు ప్రవేశించిన విద్యుత్ వైర్లను కొరికి వేయడంతో సకాలంలో వైద్య అధికారి గమనించి మందులను వెద్దుళ్లపల్లి గ్రామంలో గల మరో పశు వైద్య శాలకు తరలించారు అంటేనే పరిస్థితి ఎలా ఉందో అర్థ మవుతుంది. సుమారు 14 గ్రామాలకు సేవలు అందించాల్సిన పశు వైద్యశాల స్థితిగతులపై పాడి రైతులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. కావున నాయకులు అధి కారులు ఈ సమస్యను పరిష్కరించే విధంగా తగు చర్యలు చేపట్టి పాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా పాడి రైతు అభ్యున్నతికి కృషి చేసే విధంగా పశు వైద్యశాలను పునః నిర్మించాలని రైతులు కోరుతున్నారు.

కాట్రేనికోనలో టీచర్ల కొరత

■ కుంటుపడుతున్న విద్య

■ మొక్కుబడిగా ప్రాథమిక పాఠశాలల నిర్వహణ



విశాలాంధ్ర - కాట్రేనికోన : ఒకప్పుడు ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి కనీసం ఒక టీచర్ అయినా ఉండే వారు. నేడు ఆ పరిస్థితి మారి పాఠశాల అంతటికి ఒకే టీచర్‌తో నెట్టుకు వస్తున్నారు. టీచర్ల కొరతతో కాట్రేనికోన మండలంలోని పాఠశాలలన్నీ ఏకోపాధ్యాయునితో ఏకో పాధ్యాయ పాఠశాలలుగా మారిపోయి నామాత్రంగా నడు స్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యా భ్యాసం కుంటి పడి విద్యకు దూరమై పేద కుటుంబాలు పిల్లలు నష్టపోతున్నారు. నాణ్యమైన మధ్యాహ్నం భోజనం పిల్లల నోటి వరకు రావడం లేదు. ఓ పక్క ఉపాధ్యాయుల కొర తతో పాటు పాఠశాలల నిర్వహణపై పర్యవేక్షణ అంత మాత్రంగానే ఉంటోందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆది నుంచి సముద్ర తీర మండలమైన కాట్రే నికోనలో పనిచేయడానికి ఉపాధ్యాయులు ముందుకు రాని పరిస్థితి ఉంది. ఇక్కడ కొత్తగా ఉద్యోగం వచ్చినా, లేక బదిలి అయినా బాబోయ్ కాట్రేనికోన మండలమా! అం టూ భయపడిపోతూ పైరవీలతో వేరే చోటికి వెళ్ళి పోతూ ఉండటం పరిపాటి అయింది. తప్పనిసరి పరిస్థి తుల్లోనే ఇష్టం లేకున్నా ఇక్కడ జాయిన్ అయి ఉపాధ్యాయ ఉద్యో గాలతో రోజులు గడుపుతూ ఉంటారు. ఇందుకు నిదర్శ నంగా స్థానికులు తప్ప మిగతా ఉపాధ్యాయులు అందరూ మండలంలో నివాసం ఉండకుండా దూర పట్టణ ప్రాం తాలైన అమలా పురం, కాకినాడ, రాజమండ్రి, ముమ్మిడి వరం నుండి రోజు వచ్చి వెళ్ళిపోతూ ఉండటమే. వారి పిల్లలను సైతం అక్కడ ఖరీదైన ప్రైవేటు కాన్వెంట్లు, కాలే జీలలోనే చదివిం చుకుంటూ ఉంటారు. ఇక్కడికి వచ్చే వారు ఉపాధ్యాయవృత్తి పట్ల అంకితభావంతో పని చేసే వారు కరువయ్యారని స్థాని కులు ఆవేదన చెందుతున్నారు.

ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడం, అధికారులు నిర్లక్ష్యం కారణంగా మండల పరిషత్ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయుల కొరత పట్టిపీడిస్తోంది. పాఠశాలలలో ఖాళీ గా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలంటూ గతం లో పలుమార్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు రోడ్డు ఎక్కి ఆందోళన చేసిన సంఘటనలు లేకపోలేదు. ఒకప్పు డైతే తీర గ్రామాలలో కనీస సౌకర్యాలు ఉండేవి కావు. నేడు రహదారి రవాణా సౌకర్యాలతో పాటు రక్షిత మంచి నీటి సౌకర్యం కలిగి గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయి. ఈ మెగా డిఎస్సిలో నైనా కాట్రేనికోన మండల పరి షత్ పాఠశాలల్లో ఖాళీ టీచర్ల పోస్టులు భర్తీ చేస్తారో లేదో తెలి యదు గాని, ఇటీవల జరిగిన ఉపా ధ్యాయ బదిలీలలో ఇక్కడి నుంచి 98మంది ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. కొత్తగా వచ్చే టీచర్లతో భర్తీ అయ్యేవరకు బదిలీ ఉపాధ్యాయులను రిలీవ్ చేయకుండా ఉంటే సమస్య ఉం డేది కాదు. బదిలీ అయిన వారిలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 50శాతం మందిని రిలీవ్ చేశామని మండల విద్యా శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో ఏకైక ఉపా ధ్యా యుడే పాఠశాలలో ఏకపాత్రా భినయం చేస్తున్నా రంటే అతి శయోక్తి కాదు. మండలంలోని నాగపట్నం, రాజానగరం, కాట్రేనికోన మెయిన్, పెనుమెల్ల, దొంతి కుర్రు అదవి పేట, గాజింగతిప్ప, బ్రహ్మ సమేధ్యం, నీళ్లరేవు, పల్లంకుర్రు, బొజ్జా వారిపేట తదితర ప్రాథమిక పాఠశాలలో ఒకే ఉపాధ్యా యునితో నెట్టుకు వస్తున్నారు. 20 నుంచి 40 మంది విద్యా ర్థులు ఉన్నా ఒక్కరే టీచర్ కాపలా కాయడం తప్ప విద్యా బోధన చేసే పరిస్థితులు లేవు. చాలా పాఠశాలలు డిప్యుటే షన్‌తో పేరు కేనడుస్తు న్నాయి. మండలంలో 63 మండల ప్రజా పరిషత్ ప్రాథ మిక పాఠశాలలు, నడవ పల్లిలో అప్పర్ ప్రైమరీ స్కూలు ఒకటి, 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలు ఉన్నాయి. ఇప్పటికే బ్రహ్మసమేధ్యం శివారు మాగసాని తిప్ప విద్యార్థులు లేరన్న సాకుతో ప్రాథమిక పాఠశాల మూసేసి రెండేళ్లు దాటింది. అలాగే గెద్దనప ల్లిలో మూసే సిన ప్రాథమిక పాఠశాల ఇటీవల తెరిచినా ఏకోపాధ్యాయునితో మొక్కు బడిగా సాగుతోంది. ప్రభుత్వ పాఠ శాలల్లో ప్రధానంగా టీచర్లు కొరత, మరోపక్క పాఠ శాల భవనాలు లేక విద్యా ప్రమాణాలు దిగజారిపో యాయని తల్లితండ్రుల ఆవేదన చెందుతున్నారు. ఈ కారణంగానే ఆర్థికస్తోమత లేకున్నా తమ పిల్లలను ప్రాథ మిక విద్య నుండి ప్రైవేటు కాన్వెంట్లలో అధిక ఫీజులు చెల్లించి చది వించుకుంటున్నామని వారు వాపోతున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో హాజరు గణనీయంగా తగ్గి పోయి వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఇటీవల మండల పరిషత్ నుండి 98 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లు బదిలీ అవ్వగా సగం మందిని రిలీవ్ చేశామని మండల విద్యా శాఖ అధికారి ఎం వెంకటరమణ తెలిపారు. ఇకనైనా జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజా పరిషత్, విద్యాశాఖ అధికారులు ఈ మెగా డిఎస్సి నియామకాలలో కాట్రేనికోన మండ లానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి ఖాళీ ఉపాధ్యాయ పోస్టు లన్నీ భర్తీ చేయాలని, పాఠశాలలను సక్రమంగా నిర్వ హించి ప్రాథమిక విద్యా సౌకర్యాన్ని అందరికీ కల్పించాలని మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.